క్లుప్తంగా

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత



ప్రవచనాలు చెబుతున్న వక్తలు

సారవకోట: మండలంలోని బుడితి పీఏసీఎస్ ఆవరణలో ఆదివారం ఆధ్యాత్మిక సత్సంగాన్ని గ్రామానికి చెందిన ఆధ్యాత్మిక విజ్ఞాన పీఠం, దివ్యజ్ఞాన సమాజం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాంబాబు, రామదాసు, సోమేశ్వరరావు తదితరులు కార్తీక మాసంలో చేయాల్సిన పూజలు, వాటి విశిష్టతను భక్తులకు వివరించారు. గంగు రఘుపతి రావు ఆధ్వర్యంలో అన్న సంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆధ్యాత్మిక విజ్ఞాన పీఠం సభ్యులు మెండ సన్యాసిరావు, జాడ మోహన్‌రావులు పాల్గొన్నారు. వచ్చే నెల 2న తమ సంఘం ఆధ్వర్యంలో సామూహిక సత్య నారాయణ స్వామి వ్రతాలు నిర్వహించనున్నారు.

సబ్ స్టేషన్ మంజూరుపై హర్షం



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కొత్తూరు: మండల కేంద్రానికి 132/133 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు కావడంతో వైఎస్సార్‌సీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కొత్తూరులో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే రెడ్డి శాంతికి కృతజ్ఞతలు తెలిపారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో కొత్తూరు సర్పంచ్ పడాల కృష్ణవేణి, పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, గ్రామ సచివాలయం మండల కన్వీనర్ గండివలస ఆనందరావు, పార్టీ జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, లోతుగెడ్డ తిరుపతి రావుతోపాటు పలువురు ఉన్నారు.

గుప్పెడుపేటలో కార్డన్ సెర్చ్



గుప్పెడుపేటలో తనిఖీలు చేపడుతున్న పోలీసులు

పోలాకి: మండలంలోని తీరప్రాంత గ్రామమైన గుప్పెడుపేటలో ఆదివారం ఉదయం నరసన్నపేట సీఐ బి.ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. సర్కిల్ పరిధిలోని నలుగురు ఎస్ఐలు, 60 మంది సిబ్బందితో ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించారు. అనుమానితుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులు సరిగా లేని ఏడు మోటార్ బైక్‌లకు సీజ్ చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రజలను అప్రమత్తం చేయటం కోసమే ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.

రూ.47 కోట్లతో జల్ జీవన్ మిషన్ పనులు



శివశంకర్ కాలనీలో పైపులైన్ పనులు నిర్వహిస్తున్న దృశ్యం

పాతపట్నం: నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో రూ.47కోట్ల వ్యయంతో తాగునీరు అందించేందుకు 297 చోట్ల ఇంటింటికీ కుళాయిలను ఏర్పాటు చేస్తున్నామని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ జి.మధుసూదనరావు అన్నారు. పాతపట్నం మేజర్ పంచాయతీలోని శివశంకర్ కాలనీలో ఇంటింటికీ కుళాయి పనులను ఆదివారం చేపట్టారు. జల్ జీవన్ మిషన్ పైపులైన్ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. పాతపట్నం మండలంలోని సీది గ్రామంలో రూ.3.37 కోట్లతో, పెద్దలోడిగిలో రూ.41.6 లక్షలతో తాగునీటి కుళాయిలతోపాటు తాగునీటి ట్యాంకులు ఏర్పాటు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ యువతి మృతి



సింహాద్రి కరుణ (ఫైల్)

పాతపట్నం: మండల కేంద్రానికి చెందిన సింహాద్రి కరుణ (27) మనస్తాపంతో ఈ నెల 4వ తేదీన ఆత్మహత్యకు పాల్పడింది. చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కరుణకు తిరుపతిలోని ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగానికి ఎంపికైంది. తండ్రి సింహాద్రి ప్రసాద్ తిరుపతి పంపకపోవడంతో మనస్తాపం చెందింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగు మందు తాగింది. ఇంట్లోనే స్పృహతప్పి పడిపోవడంతో కుటుంబ సభ్యులు, ఇరుగుపొరుగు వారు చూసి వెంటనే ఆటోలో పాతపట్నం సీహెచ్‌సీకి తీసుకువెళ్లారు. మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం కిమ్స్‌కు తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతదేహానికి శ్రీకాకుళం రిమ్స్‌లో పోస్టుమార్టం చేసి కుటుంబ సభ్యులకు అప్పగించారని ఎస్ఐ మహమ్మద్ యాసిన్ తెలిపారు. మృతిరాలికి అన్నయ్య, చెల్లి ఉన్నారు. యువతి మృతిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.



పోలాకి: మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



పొందూరు: మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దళిత సంఘాల నేతలు



ఎల్.ఎన్.పేట: ఎల్.ఎన్.పేటలో అంబేద్కర్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సమసమాజ స్థాపనే లక్ష్యం

- ఘనంగా రాజ్యాంగ దినోత్సవం
- అంబేడ్కర్‌కు ఘన నివాళి



కొత్తూరు: అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దళిత సంఘం నేతలు

రాజ్యాంగ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగం గొప్పతనాన్ని వివరించారు. సమసమాజ స్థాపనే లక్ష్యంగా దేశంలోని అన్నివర్గాల ప్రజలకు సమాన అవకాశాలు కల్పిస్తూ మనకు మనంగా రూపొందించుకున్న రాజ్యాంగాన్ని భారత రాజ్యాంగ సభ ఆమోదించిన ఇదే రోజున ఏటా ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. రాజ్యాంగమే దేశానికి మూలస్తంభమని, రాజ్యాంగాన్ని గౌరవించుకోవడం మనందరి బాధ్యత అని, ప్రతిఒక్కరూ రాజ్యాంగ పరిరక్షణకు పాటుపడాలని కోరారు.

-సాక్షి నెట్‌వర్క్



సారవకోట: మండల కేంద్రంలోని మహాత్మాగాంధీ స్మారక శాఖా గ్రంథాలయంలో ప్రతిజ్ఞ చేస్తున్న చిన్నారులు



పాతపట్నం: కోర్టు కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ప్రతిజ్ఞ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఆమదాలవలస రూరల్: తోటాడ గ్రామ సచివాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ వాసుదేవరావు



సరుబుజ్జిలి: మండల పరిషత్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధికారులు



ఆమదాలవలస రూరల్: తొగరాం డిగ్రీ కళాశాలలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రామారావు



నరసన్నపేట: మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిన్న ప్రజాప్రతినిధులు, నాయకులు



హిరమండలం: ఉపాధి కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు, సిబ్బంది

అర్హులందరికీ ఓటు హక్కు తప్పనిసరి



జలుమూరు: అల్లాడలో ఓటర్ల జాబితాను పరిశీలిస్తున్న తహసీల్దార్ సత్యం



బూర్జ: తుడ్డలిలో ఓటరు దరఖాస్తులను ఆర్ఐ, వీఆర్‌ఓలకు అందజేస్తున్న దృశ్యం

జలుమూరు: అర్హత ఉన్నవారందరికీ ఓటు హక్కు కల్పిస్తామని తహసీల్దార్ బి.సత్యం అన్నారు. మండల పరిధిలోని అల్లాడ, లింగంన్నాయుడుపేట గ్రామాల్లో పోలింగ్ బూత్‌లను ఆదివారం పరిశీలించి ఆయా వీఎల్వోలతో మాట్లాడారు. ఒకే వ్యక్తికి రెండు చోట్లు ఓట్లు ఉంటే వాటిని తొలగించాలన్నారు. శాశ్వతంగా వలస వెళ్లిన, మృతి చెందినవారి ఓట్లు కూడా తొలగించడం జరుగుతుందన్నారు. వీఆర్వో గోపి సిబ్బంది ఉన్నారు.

పోలింగ్ కేంద్రం తనిఖీ..

బూర్జ: మండలంలోని తుడ్డలి (222) పోలింగ్ కేంద్రాన్ని ఆర్ఐ ఎస్.వెంకటరావు, వీఆర్‌ఓ వి.రమేష్ తనిఖీ ఆదివారం చేశారు. ఓటరు నమోదు, సవరణలపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు.

శ్రీముఖలింగేశ్వర ఆలయానికి భక్తుల తాకిడి



జలుమూరు: క్యూలో ఉన్న భక్తులు

జలుమూరు: ప్రసిద్ధ శైవక్షేత్రం శ్రీముఖలింగంలో వెలిసిన మధుకేశ్వర స్వామిని దర్శించుకునేందుకు ఆదివారం భక్తులు పోటెత్తారు. ఆదివారం సెలవు రోజు, కార్తీక పౌర్ణమి కావడంతో జిల్లా నలుమూలలతోపాటు విశాఖ, విజయనగరం, ఒడిశా, చత్తీష్‌ఘడ్, తెలంగాణా నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చిన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వారాహి అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు.

త్రినాథస్వామి ఆలయంలో..

సారవకోట: మండలంలోని వడ్డినవలస గ్రామంలో గల త్రినాథ స్వామి ఆలయానికి ఆదివారం భక్తులు తాకిడి పెరిగింది. కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి పూజలు చేశారు. సాయంత్రం దీపారాధన కార్యక్రమం చేపట్టారు.



సారవకోట: త్రినాథ స్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మహిళలు

• బీచ్‌లో సండే సందడి



మొగదాలపాడు తీరంలో పర్యాటకులు

గార: కార్తీక ఆదివారం సందర్భంగా మొగదాలపాడు, శ్రీకూర్మం- మత్స్యలేశం బీచ్‌లో అధిక సంఖ్యలో పర్యాటకులు సందడి చేశారు. సాయంత్రం వేళలో బీచ్‌లో స్నానాలు ఆచరించారు. గార సీఐ ఎస్.కామేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు గస్తీ నిర్వహించారు. మెరైన్ సీఐ గోవిందరావు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఎస్ఆర్‌సీపేటలో గడపగడపకు మన ప్రభుత్వం

ఆమదాలవలస రూరల్: మండలంలోని శ్రీనివాసాచార్యులపేట గ్రామంలో సోమవారం ఉదయం 7 గంటల నుంచి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం హాజరుకానున్నారని చెప్పారు.

విద్యార్థులకు అభినందన



విద్యార్థులను అభినందిస్తున్న సర్పంచ్ నేతాజీ, హెచ్‌ఎం ప్రసాదారావు

జలుమూరు: జిల్లా స్థాయి అథ్లెటిక్స్ సీనియర్స్, జూనియర్స్ షాట్‌పుట్, డిస్‌కస్త్రో, పరుగు పందెం పోటీల్లో కరవంజ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తాచాటారు. ఆయా క్రీడలలో బహుమతులు సాధించిన 12 మంది విద్యార్థులకు ఆదివారం సర్పంచ్ జుత్తు నేతాజీ, హెచ్‌ఎం టి.ప్రసాదారావు, పీడీ సుజాత అభినందించారు. సీనియర్స్, జూనియర్స్ కబడ్డీ, వాలీ బాల్, ఖోఖో క్రీడల్లోనూ సత్తాచాటారు.

శ్రీముఖలింగంలో పారిశుద్ధ్య పనులు



పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తున్న ఎంపీపీ, తదితరులు

జలుమూరు: ప్రసిద్ధ శైవక్షేత్రం శ్రీముఖలింగంలో కార్తిక మాసం పురస్కరించుకుని ఆలయానికి వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు పారిశుద్ధ్య పనులు చేపడుతున్నామని ఎంపీపీ వాన గోపి అన్నారు. ఆదివారం సాయంత్రం శ్రీముఖలింగం సమీపంలోని వంశధార నది రేవులో చెత్త, వ్యర్థాలను యంత్రాలతో తొలగించారు. వైస్ఎంపీపీ తంగి మురళీకృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు కె.హరిప్రసాద్, వైఎస్సార్‌సీపీ నాయకులు బి.వి.రమణ, చింతాడ వెంకటరమణ తదితరులు ఉన్నారు.



జలుమూరు: శ్రీముఖలింగంలో అలకంరించిన దీపాలు

దీపాలంకరణ

జలుమూరు: ప్రసిద్ధ శైవక్షేత్రం శ్రీముఖలింగంలో కార్తిక పౌర్ణమి సందర్భంగా ఆదివారం సాయంత్రం ప్రధాన ఆలయంలో భక్తులు దీపాలంకరణ చేశారు. ఓం, స్వస్తిక్ ఆకారంలో భక్తులు దీపాలను వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణతోపాటు ఆలయం చుట్టూ దీపాలు అలంకరించి వారాహి అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు.



జలుమూరు: శ్రీముఖలింగం ఆలయం చుట్టూ దీపాలు వెలిగిస్తున్న భక్తులు

జ్వాలా తోరణం..

సారవకోట: మండలంలోని అవలింగి మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని ఆదివారం జ్వాలా తోరణం ఏర్పాటు చేశారు. ఆలయంలో ప్రత్యేక, విశేష పూజలు నిర్వహించి, రాత్రి జ్వాలా తోరణం వెలిగించారు. అలుదు రామాలయ ఆవరణలో దీపారాధన చేపట్టారు.



సారవకోట: జ్వాలా తోరణం వెలిగిస్తున్న భక్తులు

ఆందోళన ఉద్ధృతం చేస్తాం

కొత్తూరు: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ సమీపంలోని ఆర్అండ్‌బీ రోడ్డులో మురుగు నీటి సమస్య పరిష్కరించకపోతే ఆందోళన మరింత ఉద్ధృతం చేస్తామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సిర్ల ప్రసాద్ అన్నారు. కొత్తూరులో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. మురుగు నీటి సమస్యను టెక్కలి సబ్ కలెక్టర్ పరిశీలించినా..ఇంతవరకు న్యాయం చేయలేదన్నారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో రోడ్డుకు అనుకుని ఉన్న కుటుంబాలతోపాటు ప్రయాణికులు అవస్థలు పడుతున్నారన్నారు. ఇప్పటికే పలు రకాల ఆందోళనలు చేశామన్నారు.

పోటీ పరీక్షలతో ప్రతిభ గుర్తింపు



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు, పీఆర్‌టీయూ నేతలు

జలుమూరు: పోటీ, మోడల్ పరీక్షలతో విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించవచ్చనని ఎంఈఓ బి.మాధవరావు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డి.గణేష్ పట్నాయక్ అన్నారు. పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో కరవంజ మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు జాతీయ మీన్ మెరిట్ స్కాలర్ షిప్‌పై ఆదివారం అవగాహన, మోడల్ పరీక్ష నిర్వహించారు. మొత్తం 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులు సి.హెచ్ యశ్వంత్(యలమంచిలి), టి.మణికంఠ(రావిపాడు), ఎర్రంనాయుడు (మోడల్ స్కూల్ కరవంజ) నిలిచారు. వీరికి బహుమతులు అందించారు. పీఆర్‌టీయూ నేతలు మాధవరావు, దుర్గాప్రసాద్, వేణుగోపాలరావు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.